266) పాడి/హుసేని

ప॥ అందుకు నిందుకు బతి ఆయ గదా। నందక ధరుడు నేడు నవ్వువచ్చీ నాకు ॥

చ॥ పిన్న దానసై బొమ్మపెండ్లి నే జేయగాను। నన్ను జూచి నీవు నాడే నవ్వితివి గదరా।
చెన్నుగ నాకిట్టె సన్నసేసి నీవు గూడగాను। నన్ను నిన్ను జూచి నేడు నవ్వు వచ్చీ నాకు ॥

చ॥ పడుచులు నేను చెట్టాపట్టాలు పట్టుకాడగా। నడుమనే నన్ను జూచి నవ్వితివి గదరా।
చిడుముడి నీవు నన్ను జెట్టపట్టుకోగా నేడు। నడుకొత్తి నిన్ను జూచి నవ్వు వచ్చే నాకు ॥

చ॥ పొలసి గుజ్జన గూళ్ళు బువ్వాలాడే నన్ను జూచి। నలువంక నాడు నీవు నవ్వితివి గదరా।
యెలమి శ్రీవేంకటేశ యిటు నా మోవి బువ్వము। నలి నీ వంటి కూడగా నవ్వు వచ్చే నాకు ॥